"నీయమ్మ కడుపు మాడిపియ్య... నీ కాష్టం పేర్స... నీ బుగ్గి భూమ్మీద నేకుంటా పోను...నీ వెల్లిన్తోవ మల్లకుంటా ఎప్పుడు పోతావ్‌రా?... నిన్ను పోలేరమ్మ ఎప్పుడు ఎత్తుకెల్తాదిరా... నీకు నాలాటి అప్పచెల్లెల్లు లేర్రా...? ఎదవ సచ్చినోడా...నీచెల్లెలినీ నీ యప్పనీ యిలాగే వావుతన్నా అందే నీకెలా గుంటాదిరా..." తిడుతూ, రొప్పుతూ...సిట్టెమ్మ!

అక్కడే సారా దుకాణం...

ఆ పక్కనే సీకులు కాలిసే సిన్నది...

ఆ సుట్టూతా సారావోసనా... సీకులు కాలిసే వోసనా...

సిట్టెమ్మ పెనిమిటి ఈ లోకాన్నిడిసి ఏడాది దాటతావుంది.

సిన్నదాని వొయిసు యిరవై దాటతా వుంది!

పెనిమిటి బతికుండగా చేసే పనిని,ఆడు పోయిందగ్గర్నుంచీ సిట్టెమ్మ సేస్తావుంది. అప్పట్నుంచి యిప్పుడు ఈ తిట్లు తిన్నేదాకా- సిట్టెమ్మ వొయిసు మీదే కళ్ళుంచేరు పెటీవోడూ సరసాలాడ్డమే. పదేళ్ళ గుంటడి నుంచీ పళ్ళూడిన ముసిలెదవదాకా సరసాలాడీవోరే...

ఐతే, యిందాక సిట్టెమ్మ సిందులు తొక్కుతూ తిట్టనాకి కారనం నేక్కాడు.

అందర్నాగే అప్పల్నాయుడు సిట్టెమ్మ దగ్గెరికి సేరి-'సీకు కాల్చే'అన్నాడు. అలాగని ఊరుకుంటేబాగుణ్ణు, కానీ-ఊరుకోక, ఊసుపోక, గవర్మెంటు మందు కడుపులో తిమ్మిర్లురేపగా- "సిట్టీ" అని కైపుగా పిలిసి "దీన్తోటే జీవనం గడుత్తాదంటే...పాపం వొయిసు సూత్తే పదేళ్ళుండవ్...పాపం, మొగుడు సూత్తే పోయున్నాడు. సిన్నాదుకునే మొగోడు వుండద్దంటే... అందుకని... మా పొలం పన్లో కొచ్చియ్... రెయికలగుడ్డ యిచ్చికోకెడతాను. రాత్రుల్లు మాత్తరం... "సారాయి నముల్తూ, గుటక పడక బాధ పడుతూ...

ఖస్సున సిట్టెమ్మ తోకమీద నేసింది. తిట్టుల్తోటి అపల్నాయుడ్ని తూట్లు పొడిసింది.

అప్పల్నాయుడు పిడితంత ముఖం నేసుకుని ఊగుతా-జోగుతా-ఎల్లిపొయేడు.

ఆదెల్లిపోగానే సిమ్మాద్రి వొచ్చి, "బేరాలు బాగా సాగుతున్నాయా? సూపులు రొమ్ముల మీద గుచ్చుతూ...

ఇక్కడింకో సంగతి సెప్పాల. ఏమిటంటే-సిమ్మాద్రి మాటకారి ఒక మాట ఒదలాడంటే దానికి ఎన్నిందాలన్నా అర్థాలు తీసీవొచ్చు!

వొయిసు గుంట... పెనిమిటి నేడు... బేరాలు సూసుకోకుండా వుంటాదా...? అనుకునే 'బేరాలు బాగా సాగుతున్నాయా-అన దానికి కారణమన్నమాట...!

ఆ మాట లోతు తెలుసుకోని సిట్టెమ్మ- "ఆఁ...ఏదో అదే సాగుడు...ఈవారం బట్టి మరీ నేవు బేరాలు" అని సీకు సిమ్మాద్రికి అందించింది.

సిమ్మాద్రి ఎటో సూత్తున్నట్టు సూత్తు, సిట్టెమ్మ సేయట్టుకున్నాడు. ఎంటనే సిమ్మాద్రి సేయి వొగ్గేసి, "సిట్టెమ్మో... సూళ్ళేదు... సూత్తానే వున్నావ్ గా"- సీకందుకొని కంగారడిపోతూ, 'వత్తాను' అనెల్లిపోనాడు.

నవ్వుకుని- "ఒచ్చినోల్లలో సిమ్మాద్రే కొంత మెరుగు... అనుకుంది సిట్టెమ్మ.

అప్పుడే సీకటి పడి గంటయిపోయింది. ఇంకావుంటే ఎన్నిందాల బాదొత్తాదోనని-గోనె దులుపుకుని, పొయ్యేసేసి, గంపెత్తుకుని గుడిసెకెల్లింది. గంపదించి, పొయ్యి రాజేసి. నీళ్ళకుండెట్టి- మంచినీళ్ళు తేనాకి చాదతో నూతికెల్లింది,

ఆ పల్లెలో జనం- తొమ్మిదింటికి బయటి కెల్లరు—ఊరు సివర నుయ్యేకనుక బితుకు బితుకుమని ఎల్తావుంటే, దారిలో సుబ్బరాజు ఎదురై- సిట్టెమ్మో... అలా రావే...గరువు దగ్గిర పాకాడికి నడవ్వే...అనన్నాడు.



# రాత్రి తేలిపోయింది!

యన్నంరెడ్డి వెంకటరెడ్డి

సిట్టెమ్మ గుండెలో గునపం దిగింది.

ఎందుకంటే - సుబ్బరాజు ఆ వూరి పెనిరెంటు!

"ఏవేఁ...! అలా నిలబడి పొనావ్... తప్పనేదే..."

సిట్టెమ్మ వొల్లు మండి పొనాది... పొగా రోసం వచ్చినా ఆగి- "బాబుగోరు ఊరికి పెద్దోల్లు. తవఁరే తప్పదోవన..."

"ఇందులో తప్పేముందే ...రా...నీకు మాత్తరం అలాగనిపించదటే...పైగా పెనిమిటిపొయి..." అని దగ్గిరిగా ఎల్లి రొమ్ము బట్టుకున్నాడు.

సిట్టెమ్మ ఒళ్ళు రగిలిపొతావుంది ఎనకా ముందు ఆలోసించక, ఏదైతే అయినాదని- "బావూఁ...! నా పెనిమిటి పొయి ఏడాదయిపొనాది. మీ అమ్మాయిగారి పెనిమిటిపొయి మూడేళ్ళయిపొనాది. మీ అమ్మికి యిలాగే సేసుకోవాలని అనిపించదేటి...? అపల్నాయుడి కాడికి తొంగోనాకి తోలకూడదేటి...? ఆడూ పెళ్ళాం సచ్చినోడేగా..."

"సిట్టెమ్మా... ఏటే పేలుత్నావూఁ... నేనెవురో తెల్సా..."

"తెలకే బావూఁ... ఎంత సీకటవుతే మటుకు... సీకట్లోనే బావూఁ బుద్దులుబయట పడేవి"

"సిట్టెమ్మా..." సేయెత్తేడు

"బావూఁ నన్ను కొట్టనాకి మీరెవురు? తవఁరు వయసుకే పెద్దోల్లు. డబ్బుకుకూడా పెద్దోల్లే! కానీ, బుద్ధికి మాత్తరం పిన్నోళ్ళే మా మాల కొంపల్లోకూడా మీలాటి బుద్ధులున్నోల్లు కనపడరు..."

ఆ దారంట ఎవురో నుయ్యేపు కెల్లడంతో- సుబ్బరాజు సీకట్లోకెల్లి పొయేడు

"కులాంకే పెద్దలు..." నసుగుతూ నూతికెల్లింది.

కుండనిండా నీళ్ళు సేదుకుంది. ఎవురో కావిడికి నీల్లు సేదుకున్నారు. నెత్తికెత్తనాకి

మన దేశంలో లక్షలాది శక్తులు మహాశక్తిగా కీర్తిస్తూ భయ భక్తులతో ఉపాసిస్తున్న కాళికాదేవిని దుష్టశక్తిగా చిత్రిస్తూ బ్రిటన్‌లో ఫోస్టర్ల ఉద్యమం ప్రారంభమైంది.

సాయానికి పిలవబోగా- ఆయనే "ఎత్తనేటి ?" వాడిగా అన్నాడు.

"ఊ" అనంది సిట్టెమ్మ.

కుండ సగందాక ఎత్తి, ఎత్తులకి సేతుల్ని తగిలించబోయి - కుదరక "సిట్టెమ్మా..." ఏదో అవుసరంకోసం అడుగుతున్నట్టుగా అడుగుతున్నాడు.

"ఏటన్నా...ఏటి కావాల...?" చురకంటించింది.

కిమ్మనలేదతను !

గుడిసె సేరింది. తానం సేసింది. పొద్దున్న ఒండుకున్న జావ తాగి, గంటన్నంలో పులిగాల పులుసేసుకు తింది. మంచం బయటేసింది-ఒల్లు జారెయ్యనాకి, తొంగుడిపోనాకి !

'తనకి వొయిసులో పెనిమిటి పొడంవేటి ? లోకుల్తో యిలాటి అడ్డవైన మాటలూ పడ్డవేటి ? పెళివోడికి నోకువే...ఒక్కడంటే ఒక్కడూ నేడు-మంచిగా మాటాడనాకి...ఒక్క సిమ్మాద్రి మాత్తరం...' ఆలోసనలు ముసిరిన సిట్టెమ్మకి బయటతడికి సప్పుడుకి ఉలికి పడిలేసింది. కొంగుతో కళ్ళొత్తుకుంది.

ఎదురు గుండా సిమ్మాద్రి...

'ఇంత రాత్తిరిగట్ల రాడవేటి ?సిమ్మాద్రి కూడా..' ఆలోసించలేకపోయింది.

'సిట్టెమ్మా ..' నాను అందర్లాటోడ్ననుకోకు...రా... కూర్సో..." మంచం మీద కూర్సుంటూ, కూర్సోమంటూ .. సిట్టెమ్మేం మాట్లాడన్నేదు !

సిమ్మాద్రే సిట్టెమ్మ కాడికెళ్ళి, సేతిలో తను తెచ్చిన రెయికలగుడ్డ ఎట్టి, గట్టిగా తనకేసి నొక్కుకున్నాడు. ఇదిలించి కొట్టింది సిట్టెమ్మ. వొచ్చిన దార్నే ఎల్లిపోయేడు సిమ్మాద్రి !

నడి రేత్తిరి దాకా ఆలోసించి, గుడ్డలు సర్దేసుకుంటున్నది.

* * *

రాత్తిర్నిద్దర లేసింది !

ఎలాగ తెలిసిందో ఏటో_'అప్పల్నాయుడు పెసిరెంటు సుబ్బరాజుగోరి అమ్మిని లేపుకుపోయేడని'

సుబ్బరాజుగోడు అవమానంతో కుంగి కునిస్తుండగా- సిట్టెమ్మ కూడా ఊళ్ళో కనపడ్డంలేదని పాలేరు సెప్పగా-ఒకింత పేణం కుదుటపడి, ఆలోసన్లోకి దిగేరు.

ఆవక-అందరితో- "మాయమ్మి లేసిపోడవేటి అయిగా యింట్లో వుంచేనూ... అవీ_ "అప్పల్నాయుడే సిట్టెమ్మని లేపుకుపోయినాడు" అని సెప్పి సెప్పేడు పెసిరెంటుగోరు !

పెజల్ని ఎలాగ నమ్మించాలో-ఎలాగ మోసం సేయాలో ముప్పయి సమత్సరాలుగా పెసిరెంటుగా సెలామణీ అయిన సుబ్బరాజుగోరికి తెలక పోతుందా ?

—అలాగే ఈవోర్తనూ పెజలు సెణాల్లో నమ్మేసేరు... ●